క్లుప్తంగా

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములు

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన శివస్వాములు బుధవారం పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరారు. కొందుర్గులో గురుస్వామి సత్యనారాయణ. పెద్దఎల్కిచర్లలో గురుస్వామి భూపాలచారి ఆధ్వర్యంలో శివస్వాములు శ్రీశైలం యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాలచారి మాట్లాడుతూ నియమ నిష్టలతో శివుడిని ధ్యానిస్తే కోరికలు నెరవేరుతాయన్నారు.

పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం



ముట్పూర్‌లో వీధులు శుభ్రం చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

కొందుర్గు: ఆరు బయట చెత్త వేయొద్దని ముట్పూర్ ప్రత్యేకాధికారి, ఏఓ మధుసూదన్ సూచించారు. బుధవారం నుంచి గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం తదితర పనులు చేపట్టారు. పనుల్లో భాగంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. తాగునీటి పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడితే నీరు కలుషితమై వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బ్యాగులు, పలకలు అందజేత



చిన్నారులకు బ్యాగులు, పలకలు అందజేసిన రామస్వామి

షాద్‌నగర్ రూరల్: లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ వట్టెలరామస్వామి బుధవారం రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు బ్యాగులు, పలకలు అందజేశాడు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ హాజరై మాట్లాడారు. సమాజానికి సేవ చేయాలనే ఆలోచన ఎంతో గొప్ప విషయమన్నారు. రోజు సంపాదించిన దాంట్లో కొంత సమాజిక సేవకు వెచ్చించడం గొప్ప విషయమన్నారు. అనంతరం దాత రామస్వామిని సూపర్‌వైజర్ పద్మ అంగనవాడీ టీచర్లు పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ క్యాక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అమృత, మంజు, ఆయా మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రామక్రిష్ణారెడ్డి



బుల్కాపురంలో వైద్య శిబిరం

శంకర్‌పల్లి: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు కలుగుతుందని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురంలో పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 302 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 54మందికి ప్రత్యేక వైద్య చికిత్సలు నిమిత్తం బస్సులో తీసుకువెళ్లి మెరుగైన చికిత్స అందించారు. జూలకంటి రాంరె డ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపాల్, ప్రతాప్‌రె డ్డి, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

కేఎల్ యూనివర్సిటీలో జమునకు డాక్టరేట్

మొయినాబాద్ రూరల్: జగిత్యాల పట్టణానికి చెందిన బొద్దున జమున గణిత శాస్త్ర విభాగంలో బుధవారం డాక్టరేట్ పొందారు. నాలుగు సంవత్సరాలుగా కేఎల్ యూనివర్సిటీలో పని చేస్తున్న జమున 'గైరోతాటిక్ సూక్ష్మ జీవులు, నానోలూహిడ్ కలిగిన చతురస్రాకారకుహరంలో బయో కన్వెన్షన్'పై పరిశోధనను ప్రొఫెసర్ డాక్టర్ మల్లేశ్ పర్యవేక్షణలో పూర్తిచేశారని ఆయన పేర్కొన్నారు.

దిక్కుతోచని పూలరైతు

- భారీగా పెరిగిన సాగు విస్తీర్ణం
- ధరలు తగ్గడంతో ఆందోళన

మొయినాబాద్ రూరల్: పూల సాగు కోసం రైతులు అప్పులు చేసి పంట వేశారు. తీర చేతికొచ్చే సరికి ధరలు తగ్గడంతో వారు నిరాశ చెందుతున్నారు. గత సంవత్సరం ఫిబ్రవరితో పోలిస్తే ఈ సంవత్సరం దిగుబడి పెరిగినా, ధరలు మాత్రం తగ్గాయి. శుభకార్యాలు, పెండ్లిళ్ల ముహూర్తాలు అతితక్కువగా ఉండడంతో పండించిన పంటకు డిమాండ్ లేదని వారు పేర్కొన్నారు. పూల సాగు రైతులకు పంట సిరులు కురిపిస్తాయని భావించి, సంప్రదాయ పంటలు సాగు చేసినా ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు చూడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పెట్టుబడులతో సమానంగా రాబడి వస్తుండడంతో కొంత వరకు నష్టంనుంచి బయట పడినా లాభాలు మాత్రం రావడం లేదని పూల రైతులు చెబుతున్నారు. అధిక దిగుబడి వస్తున్నప్పటికీ ధరలు మాత్రం పలకడం లేదని పేర్కొంటున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో దాదాపు 2వేలకు పైగా ఎకరాల్లో పూలసాగు చేశారు. మొయినాబాద్ మండలంలోనే 500లకు పైగా ఎకరాల్లో వివిధ పూలను వేశారు. మండల పరిధిలోని అమ్డాపూర్, కాశింబౌలి, వెంకటాపూర్, కేతిరెడ్డిపల్లి, చిన్నమంగళారం, నక్కలపల్లి, ఎత్‌మార్‌పల్లి, చెందానగర్, రెడ్డిపల్లి, మొత్కుపల్లి, అప్పోజిగూడ ఆయా గ్రామాల్లో రైతులు ఎక్కువగా గులాబి, చామంతి, బంతి పూల తోటలు సాగు చేస్తున్నారు. చేవెళ్ల మండలంలోని దేవరంపల్లి, కందవాడ, ఆలూర్ తదితర గ్రామాల్లో కూడా ఈ పూల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ పూలకు మార్కెట్‌లో ధరలు అంతంత మాత్రంగా ఉండడంతో లాభాలు రావడం లేదని పేర్కొంటున్నారు. ఈ విషయంలో తమను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు పూల రైతులు కోరుతున్నారు.

పూల ధరలు ఇలా..

మార్కెట్‌లో చామంతి రూ.30నుంచి 40, బంతి రూ.20–30, గులాబి రూ.5–10 వరకు ధరలు ఉన్నాయి. ఈ పూలను అమ్మకానికి మార్కెట్‌కు పోయిరావడానికి, పూలు తెంపే కూలీలకే తమ కొచ్చిన ఆదాయం సరిపోతుందని రైతులు వాపోతున్నారు.



అమ్డాపూర్‌లో సాగు చేసిన చామంతి

గిరాకీ లేక ఇబ్బందులు



చామంతి పూలకు గిరాకీ అంతంత మాత్రమే ఉంది. కిలో రూ. 30 నుంచి40 వరకు అమ్ముతున్నాం. ఇది ఖర్చులకే సరిపోతుంది. ఒక ఎకరాకు రూ. 50నుంచి 60వేల వరకు ఖర్చు చేసి పంట సాగు చేసినప్పటికీ పెట్టుబడులకే సరిపోయింది. లాభాలు అంతంత మాత్రమే ఉన్నాయి.

–గుంటం భూపాల్‌రెడ్డి, రైతు, అమ్డాపూర్

ప్రభుత్వం ఆదుకోవాలి



పూల సాగు కోసం అప్పులు తెచ్చి మరీ పంట వేశాం. ఐనప్పటికీ ఆదాయం అంతంతగానే ఉన్నాయి. ప్రభుత్వం పూల నారు ఉచితంగా పంపిణీ చేస్తే ఖర్చులు తగ్గుతాయి. పూల మొక్కలపై కనీసం సబ్సిడీ ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

–సంగమయ్య, రైతు, చాకలిగూడ

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

సీనియర్ నాయకుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

షాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఖాయమని సీనియర్ నాయకుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో షాబాద్ మండలం మద్దూరు గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డితో పాటు 30 మంది నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. చేవెళ్ల పార్లమెంట్ టికెట్‌ను కేఎల్ఆర్‌కే కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదన్నారు. మహిళల సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రభాకర్‌రెడ్డి తదితరులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే విజయం

చేవెళ్ల: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే విజయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. బుధవారం మల్కాపూర్ గ్రామంలో 'గర్‌చలో అభియాన్' కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వినుత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం వస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో అవసరం ఉంటుందన్నారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తేనే మళ్లీ నరేంద్రమోదీ ప్రధాన మంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని శర్వలింగం, అంజనేయులుగౌడ్, కృష్ణగౌడ్, శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, పాల్గొన్నారు.



గృహజ్యోతి పథకానికి వివరాలు అందజేయాలి



షాబాద్: గృహజ్యోతి పథకానికి వివరాలు అందజేయాలని చేవెళ్ల విద్యుత్‌శాఖ ఏడీ స్వామి, షాబాద్ ఏఈ నరేందర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల నుంచి పథకానికి సంబంధించిన పత్రాలను స్వీకరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ వివరాలను ఇంటికొచ్చిన అధికారులకు అందజేయాలన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఫోన్ నెంబర్ తమ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ వరకు వివరాల సేకరణ పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం



చేవెళ్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ హిమబిందు, ఎంపీఓ విఠలేశ్వర్‌జీ



నందిగామ: పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న ఈట గణేశ్

శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్య గౌడ్
ఎంపీడీఓ హిమబిందు, ప్రత్యేకాధికారి రాగమ్మ

చేవెళ్ల: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేవెళ్ల ఎంపీడీఓ హిమబిందు అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులకు ఎంపీఓ విఠలేశ్వరజీతో కలిసి పారిశుద్ధ్య వారోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు, రోడ్ల వెంట మురుగుకాలువలు శుభ్రం చేయటం, చెత్తా, చెదారం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.

నందిగామలో..

నందిగామ: అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణ ప్రణాళిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ హాజరై పరిశీలించారు. ఎంపీడీఓ బాల్‌రెడ్డి, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా హిమాయత్‌నగర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని మండల వ్యవసాయ అధికారి, ప్రత్యేక అధికారి రాగమ్మ అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యతో కలిసి పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి పారిశుద్ధ్యంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రాగమ్మ మాట్లాడుతూ రోడ్లపై చెత్తా, చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని, ఇళ్లల్లోని చెత్త వాహనాలు ప్రతీరోజు చెత్త సేకరణను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కారోబార్ యాదయ్య, బిల్ కలెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: పారిశుద్ధ్యంపై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్య గౌడ్ పేర్కొన్నారు. శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టబోయే పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. నర్సరీల పర్యవేక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీత, ఏపీఓ నాగభూషణం, గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్‌లో..

షాద్‌నగర్ రూరల్: పల్లెల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యదర్శి తేజస్విని ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వినయ్‌కుమార్ హాజరై గ్రామంలో పర్యటించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలిశ్రీశైలం, మాజీ సర్పంచ్ బెందిమోహన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యురాలు విజయలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, అంగన్‌వాడి టీచర్లు శారదమ్మ, రోజా, తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకయ్య గౌడ్



మొయినాబాద్ రూరల్: మాట్లాడుతున్న రాగమ్మ



షాద్‌నగర్ రూరల్: మాట్లాడుతున్న వినయ్‌కుమార్

నిధులు మంజూరు చేస్తాం

జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తామని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సర్దార్‌నగర్ గ్రామస్తులు కలిసి కమ్యూనిటీ భవన నిర్మాణం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావసరాలకనుగుణంగా మౌలిక వసతులు కల్పించి అన్ని రంగాల్లో గ్రామలను అభివృద్ధి చేసేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మునుగపాటి నర్సింహులు, రామ్మోహన్‌గుప్తా, హరీశ్, శశాంక్‌రెడ్డి, పడాల శేఖర్, బాలరాజ్, ఆంజనేయులు, లింగం, యాదయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అవినాశ్‌రెడ్డి

ఉన్నతాధికారులకు నివేదిస్తా

వనంపల్లి ప్రత్యేకాధికారి డాక్టర్ శిరీష

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం వనంపల్లి ప్రాథమిక పాఠశాలను ఆ గ్రామ ప్రత్యేకాధికారి డాక్టర్ శిరీష బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తులసీకృష్ణ పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంటగది లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆమె స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి పాఠశాల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, అంగన్‌వాడీ కార్యకర్త రాములమ్మ, గ్రామస్తులు రాజు, రవి, శివ, కిష్టయ్య పాల్గొన్నారు.



వనంపల్లి పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి డాక్టర్ శిరీష

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎంపీపీ నక్షత్రంజేవంతు, ఎంపీడీవో సంధ్య

మొయినాబాద్ రూరల్: దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నక్షత్రంజేవంతు, ఎంపీడీవో సంధ్య పేర్కొన్నారు. బుధవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఉచిత బస్‌పాస్‌ల పంపిణీని జిల్లా వికలాంగుల సమైక్య అధ్యక్షుడు నర్సింహ్మాచారితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరిచే అన్ని సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని సూచించారు. ముఖ్యంగా పెన్షన్, రేషన్ కార్డులు, సహాయ పరికరాలు అవసరమైన వారిని గుర్తించి ఇప్పిస్తామన్నారు. సర్టిఫికేట్లు ఉన్న 120 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేశామన్నారు. అనంతరం నర్సింహ్మాచారి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు అన్ని పథకాలు చేరేవిధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్టీసీ డిపో–1 సిబ్బంది శ్రీరాములు, దివ్యాంగుల సమైక్య సభ్యులు విజయ్‌కుమార్, పరమేష్‌గౌడ్, ప్రవీణ్, సురేష్, జ్ఞానేశ్వర్, దశరథ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నక్షత్రం, ఎంపీడీవో సంధ్య

న్యాయ యాత్రను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు: సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచందర్ రెడ్డి చేపట్టబోయే పాలమూరు న్యాయ యాత్ర ఈ నెల 11న కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రారంభం కానున్నట్లు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి చేశారు. కొత్తూరులో మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. గతంలో రాహుల్ గాంధీ నిర్వహించిన జోడోయాత్రను విజయవంతం చేసినట్టే దీన్ని కూడా చేయాలని పిలుపు నిచ్చారు. మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మాజీ సర్పంచులు సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎన్ఎస్ఎస్ కృషి అభినందనీయం

'తొలిమెట్టు'లో కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ అధికారి అశ్ర

చేవెళ్ల: ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు సామాజిక సేవలో భాగంగా తొలిమెట్టు ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయటం అభినందనీయమని కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ అధికారి అశ్ర అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్ర కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'తొలిమెట్టు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చదువులో సహకారం అందించటం మంచి పరిణామమన్నారు. డిగ్రీ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో భాగంగా మంచిగుణాలు అలవాటు చేసేకునేలా ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకరిస్తోందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి జ్యోతిలు మాట్లాడారు. చేవెళ్ల డిగ్రీ కళాశాలలో న్ఎస్ఎస్ యూనిట్‌కు 80మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వారు చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రూప్నా రవీంద్రన్, వైష్ణవి, షేక్‌మహబూబ్, రవీందర్, సతీష్, వెంకటమ్మ, రాగిణి, స్వర్ణలత, శకుంతల, వీరేశం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



అశ్రను సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

రమాబాయి సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న అలిండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు బేగరి మహేశ్, ప్రభాకర్



షాబాద్: మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశ్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విజయం వెనుక మాత రమాబాయి అంబేడ్కర్ సేవలు, త్యాగం చిరస్మరణీయమని పలువురు తెలిపారు. ఆయామండలాల్లో అధికారులు, రాజకీయ ప్రతినిధులు, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు మాత రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మొయినాబాద్‌లో..